**Publication:** Andhra Prabha
**Date:** June 07th 2019
**Headline:**
**Page No: 6**
**Edition:** Hyderabad

**Circulation:** 5,07,688
**Clip Size:** 90 sq.cm
**Ad Rate:** 1285
**Value:** 115,650

# ఏడీబీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులపై 12న సదస్సు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఆసియాడవలప్‌మెంట్ బ్యాంకు (ఎడిబి) నిధులతో చేపట్టే ప్రాజెక్టుల్లో అంతర్జాతీయ వ్యాపార అవకాశాలపై ఈనెల 12న నగరంలో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును ఎఫ్‌టిక్కీ, టిఎస్-ఐఐసి, ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఆసియా దేశాల్లో ప్రాజెక్టులకు ఎడిబి నిధులు మంజూరు చేస్తుంది. ఆసియా దేశాల్లో సామాజిక, ఆర్థికాభివృద్ధికి రుణాలతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ గ్రాంట్స్, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ ఈ బ్యాంకు అందిస్తుంది. 2018 వార్షిక నివేదిక ప్రకారం ఎడిబి నుంచి భారత్ ఎక్కువ నిధులు తీసుకున్న దేశంగా నిలువగా, ఇది 3.168 బిలియన్ డాలర్ల మేరకు ఉంటుంది. 1986 నుంచి ఎడిబి ఇస్తున్న రుణాల్లో ఈ మొత్తం అత్యంత గరిష్టంగా నమోదైంది.